పోలీస్ నిఘా పెట్టాలి



ప్రభుత్వ వైద్యశాలల్లో మహిళా వైద్యులతో పాటు స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు ఎక్కువగా రాత్రిళ్లు విధులు నిర్వహిస్తుంటారు. వారికి సౌకర్యాలు కూడా లేవు. సరైన భద్రత లేదు. బిక్కుబిక్కుమంటూ ఉంటారు. కొన్ని సందర్భాల్లో మందుబాబు వైద్యశాల వద్దకు వచ్చి వైద్యులపై రుబాబు చేస్తుంటారు. పోలీస్ నిఘా పెట్టి ఆత్మస్థైర్యం కలిగించేలా చర్యలు చేపట్టాలి. - డాక్టర్ రూప, గైనకాలజిస్ట్, నాయుడుపేట సీహెచ్‌సీ

రక్షణ కల్పించాలి



రాత్రి వేళల్లో రోగులకు అత్యవసర సేవలు అందించాలంటే భయంగా ఉంటోంది. ఆస్పత్రిలో వాచ్‌మ్యాన్ లేరు. పీహెచ్‌సీ చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించలేదు. మందుబాబుల బెడద ఎక్కువగా ఉంది. రాత్రిళ్లు సరైన రక్షణ లేనందున పీహెచ్‌సీలో విధులు నిర్వహించలేని పరిస్థితి నెలకొంది. - ఎస్.రజీకా, స్టాఫ్‌నర్స్, తొగరాముడి పీహెచ్‌సీ, దొరవారిసత్రం

రూ.3 కోట్లకు పైగా ఉపాధి నిధుల దుర్వినియోగం



సత్యనారాయణరెడ్డి

పెళ్లకూరు: మండలంలోని చిల్లకూరులో ఉన్న మూడు చెరువుల అభివృద్ధికి కేటాయించిన రూ.3 కోట్ల ఉపాధి నిధులు దుర్వినియోగమైనట్టు డీసీసీబీ మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆరోపించారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో ఉన్న పెద్ద చెరువు, చింతాలమ్మ చెరువు, మన్నేమత్తేరి చెరువు కింద సుమారు వెయ్యి ఎకరాలకు పైగా ఆయకట్టు ఉందన్నారు. గతంలో వీటి అభివృద్ధి కోసం రూ.3 కోట్ల ఉపాధి నిధులు కేటాయించినట్టు తెలిపారు. పనులు సక్రమంగా చేయకపోవడంతో ప్రస్తుతం కట్టలు ప్రమాదకర స్థితిలో ఉన్నాయని వివరించారు. నిధుల దుర్వినియోగంపై జిల్లా విజిలెన్స్ అధికారులు విచారించి బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆక్రమణకు గురైన చెరువు భూములను సర్వే చేసి విడిపించాలని కోరారు.

సమస్యల గుర్తింపునకే గ్రామసభలు

ఓజిలి/దొరవారిసత్రం/సైదాపురం/డక్కిలి/రాపూరు/చిల్లకూరు/పెళ్లకూరు/బాలాయపల్లి/కోట/సూళ్లూరుపేట రూరల్ : గ్రామ పంచాయతీల్లో నెలకొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఓజిలి, దొరవారిసత్రం, సైదాపురం, డక్కిలి, రాపూరు, చిల్లకూరు, పెళ్లకూరు, బాలాయపల్లి, కోట, సూళ్లూరుపేట రూరల్ మండలాల ఎంపీడీవోలు తెలిపారు. ఆయా మండలాల్లోని గ్రామ పంచాయతీల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించారు. ఉపాధి హామీ పథకం కింద రైతులకు ఉపయోగపడే పనులను ఎక్కువగా చేయాలన్నారు. సీసీ, గ్రావెల్, బీటీరోడ్లు, మురుగు కాలువలు, ఊటగుంటలు, పారంపాండ్స్, బీడుకాలువలు, హార్టికల్చర్, మొక్కలు పెంపకం, చెరువుల పూడికతీత తదితర పనులు చేసుకోవచ్చని తెలిపారు. దొరవారిసత్రం, సూళ్లూరుపే, సైదాపురం, బాలాయపల్లి మండలాల్లో ఎమ్మెల్యేలు నెలవల విజయశ్రీ, కురుగొండ్ల రామకృష్ణ, గూడూరు డీఎల్‌డీవో వాణిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. డక్కిలి ఎంపీపీ గోను రాజశేఖర్, రాపూరు ఎంపీపీ ప్రసన్న, చిల్లకూరు ఎంపీపీ తుపాకుల వెంకటరమణమ్మ, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి

చిట్టమూరు(చిల్లకూరు) : చిట్టమూరు మండలం ఆరూరు గుడిగుంటలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానికులు కోరారు. వారు శుక్రవారం గ్రామసభలో పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గుడిగుంటలో 2.16 ఎకరాల ప్రభుత్వ భూమి ని భూస్వామి కబ్జా చేశాడని తెలిపారు. ఆయనను ప్రశ్నిస్తే తనకు ఎమ్మెల్యే అండ ఉందని బెదిరింపులకు దిగుతున్నాడని వాపోయారు. దీనిపై విచారణ చేయాలని కోరారు. కార్యదర్శి మాట్లాడుతూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని వెల్లడించారు.

వర్చువల్‌గా కోర్టు భవనాలు ప్రారంభం

గూడూరు రూరల్ : గూడూరులోని ఏడో అదనపు జిల్లా జడ్జి కోర్టు భవనాలను రూ.2.18 కోట్లతో నిర్మించారు. వాటిని శుక్రవారం అమరావతి నుంచి ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ వర్చువల్‌గా ప్రారంభించారు. నెల్లూరు కోర్టు జస్టిస్ సైనాల జయసూర్య, ఏడో అదనపు జిల్లా జడ్జి షమ్మీ పర్వీన్ సుల్తాన్‌బేగం, సివిల్ కోర్టు జడ్జీలు బి.రాజేష్, బీవీ సులోచనారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కరరావు, స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యుడు చంద్రశేఖరరెడ్డి పాల్గొన్నారు.

పరిశ్రమల్లో కార్మికులకు భద్రత కరువు

గూడూరు రూరల్ : పరిశ్రమల్లో కార్మికులకు భద్రత కరువైందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం ఆరోపించారు. సీఐటీయూ నాయకులు శుక్రవారం కార్మికులతో కలిసి గూడూరులో భారీ ర్యాలీ చేపట్టి నిరసన తెలిపారు. గూడూరులోని నెల్‌క్యాస్ట్ పరిశ్రమ వద్ద కార్మికులతో మాట్లాడి భద్రత సమాచారాన్ని తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల పలు పరిశ్రమల్లో ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, వాటిని నివారణకు యాజమాన్యాలు శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. కార్మికులు ప్రాణాలను కాపాడేందుకు యాజమాన్యాలతో కలిసి కమిటీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

పరిశోధనలపై మక్కువ పెంచుకోవాలి



చిల్లకూరు : రాకెట్ నమూనాను పరిశీలిస్తున్న విద్యార్థులు

వెంకటగిరి రూరల్/పెళ్లకూరు/చిల్లకూరు/గూడూరు రూరల్/ఓజిలి : విద్యార్థులు పరిశోధనలపై మక్కువ పెంచుకోవాలని వెంకటగిరిలోని ఏపీ ఆర్ఎస్ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శారదాబాయి తెలిపారు. వెంకటగిరి, పెళ్లకూరు, చిల్లకూరు, గూడూరు, ఓజిలి మండలాల్లో శుక్రవారం నేషనల్ స్పేస్‌డేను ఘనంగా జరుపుకున్నారు. అంతరిక్ష ప్రయోగాలపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

వ్యక్తిగత శుభ్రతతో వ్యాధులు దూరం

ఓజిలి: విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించడం ద్వారా రోగాలను నియంత్రించవచ్చని సీడీపీవో కె.ఉమామహేశ్వరి తెలిపారు. మండలంలోని కురుగొండ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు.

నాణ్యమైన భోజనం పెట్టాలి

డక్కిలి: విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్నం నాణ్యమైన భోజనం పెట్టాలని ఎంపీపీ గోను రాజశేఖర్ ఆదేశించారు. ఆయన శుక్రవారం నాగవోలు ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

యువకుడికి తీవ్ర గాయాలు

కోట: మండలంలోని చిట్టేడు వద్ద గురువారం రాత్రి బైక్‌ను ప్రైవేట్ కంపెనీ బస్సు ఢీకొనడంతో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. తిన్నెలపూడికి చెందిన మధు(25) బైక్‌లో గూడూరు నుంచి స్వగ్రామం బయలుదేరాడు. చిట్టేడు వద్ద ప్రైవేట్ కంపెనీ బస్సు వేగంగా వస్తూ ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతన్ని గూడూరు ఆస్పత్రికి, తర్వాత చెన్నై తరలించారు. దీనిపై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

'పరిసరాలను శుభ్రంగా ఉంచండి'

నాయుడుపేట టౌన్ : నాయుడుపేటలోని బీఆర్ అంబేడ్కర్ బాలుర గురుకుల పాఠశాలను శుక్రవారం తహసీల్దార్ గీతావాణి తనిఖీ చేశారు. ఇక్కడ ఇటీవల కలుషిత ఆహారం తిని 150 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తహసీల్దార్ పాఠశాలలో పరిసరాలను పరిశీలించారు. మరుగుదొడ్ల వద్ద దుర్గంధం వెదజల్లుతుండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.

టంగుటూరికి ఘన నివాళి

వెంకటగిరి రూరల్/రాపూరు/చిల్లకూరు/ : మండలాల్లో శుక్రవారం ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాంశం పంతులు జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్రంలో డ్యామ్‌ల నిర్మాణానికి ఆద్యుడిగా టంగుటూరి ప్రకాశం పంతులు చరిత్రలో నిలిచిపోయారని చిల్లకూరు భారతీయ శిక్షణా మండల్ కార్యవర్గ సభ్యులు ప్రజేంద్రరెడ్డి పేర్కొన్నారు. ప్రకాశం పంతులు విజయవాడలో ఉన్న బ్యారేజీను నిర్మాణం, తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారని తెలిపారు.

మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

గూడూరు రూరల్ : ప్రగతి సేవా సంస్థ కార్యాలయంలో శుక్రవారం ముగ్గురు పేద మహిళలకు స్ప్లాష్ షోరూం అధినేత పాణకా మల్లికార్జునరెడ్డి దాతృత్వంతో కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ దాతలు అందించిన సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. నెలబల్లి భాస్కరరెడ్డి, హరినాథ్‌రెడ్డి, శివకుమార్, పెంచలయ్య, ఏసుపాక పెంచలయ్య, మనోజ్ కుమార్, వాకాటి రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

జిల్లా జట్టుకు సైదాపురం విద్యార్థులు



సైదాపురం : ఉమ్మడి నెల్లూరు జిల్లా సబ్ జూనియర్ టెన్నికాయిట్ జిల్లా జట్టుకు సైదాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు బి.సమృత, బి.శ్రీలేఖ ఎంపికైనట్టు పీడీ కోటేశ్వరరావు తెలిపారు. గూడూరులోని అల్లూరు ఆదిశేషారెడ్డి స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన ఎంపిక పోటీల్లో బాలికలు ప్రతిభ చూపినట్టు తెలిపారు. వారు సెప్టెంబర్ 14, 15, 16 తేదీల్లో శ్రీకాకుళం జిల్లా పలాసలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థులను హెచ్ఎం వాసుదేవకుమార్ అభినందించారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము
తిరుపతి జిల్లా

ఆర్సి.జె4.158/2024 తేది. 18.07.2024.

ఫారం-VII

(2013 సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్-1 ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది నిర్దిష్టపరచిన షెడ్యూల్ ధాఖాలా భూములను విస్తీర్ణము **ఎ.3.87 సెంట్లు** ప్రజా ప్రయోజనముకై అనగా తిరుపతి జిల్లా, డక్కిలి మండలం, డి. వెలంపల్లి గ్రామ పరిధిలో **కి.మీ. 312.300 నుండి 314.400 వరకు** నూతనముగా నిర్మించు **నడికుడి-శ్రీకాళహస్తి నూతన రైల్వే బి.జి. లైన్ నిర్మాణం కొరకు** భూమి కావలయునని ప్రతిపాదించినందున రైల్వే శాఖ, డిప్యూటీ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ (కంస్ట్రక్షన్) వరల్డ్ క్లాసు స్టేషన్ ప్రాజెక్టు, సికింద్రాబాద్ వారు కోరినందున మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తరపున శ్రీ జిల్లా కలెక్టర్, తిరుపతి జిల్లా వారు భావించినందున, ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూమి ప్రజా ప్రయోజనముల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. ఈ క్రింద రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని సెక్షన్ 19(1) విభాగంలోని నిబంధనలను అనుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

శ్రీ జిల్లా కలెక్టరు, తిరుపతి జిల్లా వారు 2013 సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూల్ దాఖలు భూమి **ఎ.3.87 సెంట్లు** ప్రజాప్రయోజనములకై అనగా డి.వెలంపల్లి గ్రామ పరిధిలో **కి.మీ. 312.300 నుండి 314.400** వరకు నూతనముగా నిర్మించు **నడికుడి-శ్రీకాళహస్తి నూతన రైల్వే బి.జి. లైన్ నిర్మాణం కొరకు** భూమి అవసరమైనదని ఇందుమూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా: తిరుపతి మండలం: డక్కిలి గ్రామము : డి.వెలంపల్లి

వరుస నంబరు	సర్వే నెంబర్, సబ్ డివిజన్ నంబర్	మొత్తం విస్తీర్ణం ఎ.సెం	భూసేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెం	భూ స్థితి	సంబంధిత ఆసామి పేరు, పట్టాదారు పేరు, మరియు అనుభవదారుని పేరు	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడముల వివరములు
1	17-1బి	1.09	0.45	మాగాణి	వేముల ఈశ్వరయ్య	20	17-1A	21	17-1A	లేదు
2	20-1బి	0.36	0.01	మాగాణి	వేముల శివరాజా	20-3A2	20-2A	20-2B	20-1A	లేదు
3	20-2బి	0.25	0.21	మాగాణి	వేముల రవి తండ్రి తిరుపాలయ్య	20-3A2	17	20-4B	20-2A	లేదు
4	20-3A2	0.30	0.24	మాగాణి	బొల్లంపల్లి భాగ్యలక్ష్మి భర్త వెంకటరత్నం	V.No.9 వెంబులూరు గ్రామం	20-2B	20-3B	20-3A1	లేదు
5	20-4B	0.27	0.27	మాగాణి	కోట్నూరు సుబ్బరామయ్య తండ్రి గోపయ్య	20-3B	17	21	20-2B	లేదు
6	21-1	0.43	0.43	మాగాణి	1. కోట్నూరు జయరామయ్య (Died), తండ్రి గోపాలయ్య 2. కోట్నూరు నరసమ్మ మరియు వీరికి గల చట్టపరమైన వారసులు	V.No.9 వెంబులూరు గ్రామం	21-6	21-2A	20	లేదు
7	21-2ఎ	0.32	0.24	మాగాణి	1.కోట్నూరు జయరామయ్య (Died), తండ్రి గోపాలయ్య 2. కోట్నూరు నరసమ్మ మరియు వీరికి గల చట్టపరమైన వారసులు	V.No.9 వెంబులూరు గ్రామం	21-6	21-2b	21-1	లేదు
8	21-3ఎ	0.25	0.05	మాగాణి	మేదూరు జయలక్ష్మి భర్త భాస్కర్	21-2B	21-4	21-3B	21-5	లేదు
9	21-5ఎ	0.06	0.05	దరఖాస్తు	కోట్నూరు రాజమ్మ భర్త పాపయ్య	21-2A	21-16A	21-4	21-6	లేదు
10	21-6	0.31	0.10	మాగాణి	కోట్నూరు ఈశ్వరయ్య తండ్రి గోపయ్య	21-1	21-6	21-5	21-7	లేదు
			0.21	మాగాణి	కోట్నూరు రాజమ్మ తండ్రి పాపయ్య	21-1	21-6	21-5	21-7	లేదు
11	21-7	0.13	0.13	మాగాణి	కోట్నూరు ఈశ్వరయ్య తండ్రి గోపయ్య	21-1	21-8	21-6	20	లేదు
12	21-8	0.16	0.16	మాగాణి	కోట్నూరు సుబ్బరామయ్య తండ్రి గోపయ్య	21-7	21-10	21-9	20	లేదు
13	21-9	0.19	0.10	మాగాణి	1.వేముల మోహన్ (Died) తండ్రి పెంచలయ్య 2.వేముల నిర్మల మరియు వీరికి గల చట్టపరమైన వారసులు	21-6	21-13	21-15A	21-8	లేదు
			0.09	మాగాణి	వేముల రామకృష్ణయ్య తండ్రి బొద్దాకు మునెయ్య	21-6	21-13	21-15A	21-8	లేదు
14	21-10	0.25	0.25	మాగాణి	వేముల రవి తండ్రి తిరుపాలయ్య	21-8	21-11	21-12	17	లేదు
15	21-11	0.16	0.11	దరఖాస్తు	1. కోట్నూరు జయరామయ్య (Died) తండ్రి గోపాలయ్య 2. కోట్నూరు నరసమ్మ మరియు వీరికి గల చట్టపరమైన వారసులు	21-10	22	21-12	21-21	లేదు
16	21-12	0.08	0.08	మాగాణి	1)వేముల మోహన్ (Died) తండ్రి పెంచలయ్య 2).వేముల నిర్మల మరియు వీరికి గల చట్టపరమైన వారసులు	21-13	22	21-13	21-11	లేదు
17	21-13	0.11	0.11	మాగాణి	1)వేముల మోహన్ (Died) తండ్రి పెంచలయ్య 2).వేముల నిర్మల మరియు వీరికి గల చట్టపరమైన వారసులు	21-9	22	21-16A	21-12	లేదు
18	21-14	0.10	0.10	మాగాణి	వేముల చీలరు పాపయ్య తండ్రి మునెయ్య	21-15A	22	21-18	21-13	లేదు
19	21-15ఎ	0.23	0.20	మాగాణి	ఏటిశ్వరం శంకరయ్య తండ్రి వరసింహులు	21-4	21-14	21-15B	21-13	లేదు
20	21-16ఎ	0.01	0.01	మాగాణి	వేముల శేషయ్య తండ్రి పిచ్చి నాయుడు	21-4	21-16C	21-17B	21-15A	లేదు
21	21-16బి	0.01	0.01	మాగాణి	వేముల శేషయ్య తండ్రి పిచ్చి నాయుడు	21-15A	21-16A	21-16C	21-16A	లేదు
22	21-17ఎ	0.10	0.01	మాగాణి	వేముల చలపతి తండ్రి చెంగయ్య	21-4	21-17B	21-17B	21-4	లేదు
23	31-1ఎ	0.25	0.07	మాగాణి (అనాదీనం)	వేముల ఈశ్వరయ్య తండ్రి రమణయ్య	30-2	31-1A	31-1B	33-16	లేదు
			0.18	మాగాణి (అనాదీనం)	వేముల సుబ్బ రామయ్య తండ్రి రమణయ్య	33-1	42	33-1B	33-16	లేదు
	మొత్తం		3.87							

పై భూముల యొక్క వివరములు జిల్లా కలెక్టరు వారి కార్యాలయము, తిరుపతి నందు అందుబాటులో ఉంచబడును. ఆసక్తి కలిగిన వ్యక్తులు కార్యాలయ పనివేళలో హాజరై పరిశీలన చేసుకొనగలరు. ఈ భూసేకరణలో స్థానభ్రంశమునకు గురి అయిన కుటుంబాలు ఏమియును లేవని తెలపడమైనది.

భూ సేకరణ కారణంగా పునరావాసం మరియు పునరావాసం పొందే అవకాశం ఉన్న కుటుంబాల సంఖ్య ఏమీ లేవు. వీరి కోసం పునరావాస ప్రాంతం గుర్తించబడింది. పునరావాస ప్రాంతం వివరాలు ఇలా ఉన్నాయి.

వరుస నెం.	గ్రామము పేరు	మండలము పేరు	జిల్లా పేరు	మొత్తం విస్తీర్ణం
లేవు				

పునరావాసం మరియు పునరావాస పథకం యొక్క సారాంశం జోడించబడింది.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణము కొరకు అవసరమైన భూభాగమును మాత్రమే ఉపయోగించుకొనవలెను.

సం/- డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఐ.ఎ.ఎస్
జిల్లా కలెక్టరు & మెజిస్ట్రేట్, తిరుపతి.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము
తిరుపతి జిల్లా

ఆర్సి.జె4.1999/2023 తేది. 18.07.2024.

ఫారం-VII

(2013 సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్-1 ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది నిర్దిష్టపరచిన షెడ్యూల్ ధాఖాలా భూములను విస్తీర్ణము **ఎ.3.70 సెంట్లు** ప్రజా ప్రయోజనముకై అనగా తిరుపతి జిల్లా, డక్కిలి మండలం, చీకిరేణిపల్లి గ్రామ పరిధిలో **కి.మీ. 322.200 నుండి 323.500 వరకు** నూతనముగా నిర్మించు **నడికుడి-శ్రీకాళహస్తి నూతన రైల్వే బి.జి. లైన్ నిర్మాణం కొరకు** భూమి కావలయునని ప్రతిపాదించినందున రైల్వే శాఖ, డిప్యూటీ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ (కంస్ట్రక్షన్) వరల్డ్ క్లాసు స్టేషన్ ప్రాజెక్టు, సికింద్రాబాద్ వారు కోరినందున మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తరపున శ్రీ జిల్లా కలెక్టర్, తిరుపతి జిల్లా వారు భావించినందున, ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూమి ప్రజా ప్రయోజనముల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. ఈ క్రింద రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని సెక్షన్ 19(1) విభాగంలోని నిబంధనలను అనుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

శ్రీ జిల్లా కలెక్టరు, తిరుపతి జిల్లా వారు 2013 సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూల్ దాఖలు భూమి **ఎ.3.70 సెంట్లు** ప్రజాప్రయోజనములకై అనగా చీకిరేణిపల్లి గ్రామ పరిధిలో **కి.మీ. 322.200 నుండి 323.500 వరకు** నూతనముగా నిర్మించు **నడికుడి-శ్రీకాళహస్తి నూతన రైల్వే బి.జి. లైన్ నిర్మాణం కొరకు** భూమి అవసరమైనదని ఇందుమూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా: తిరుపతి మండలం: డక్కిలి గ్రామము : చీకిరేణిపల్లి

వరుస నంబరు	సర్వే నెంబర్, సబ్ డివిజన్ నంబర్	మొత్తం విస్తీర్ణం ఎ.సెం	భూసేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెం	భూ స్థితి	సంబంధిత ఆసామి పేరు, పట్టాదారు పేరు, మరియు అనుభవదారుని పేరు	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడముల వివరములు
1	256-1	7.32	3.43	అనాధీనం (మెట్ట)	చెలికం రమణారెడ్డి తండ్రి శివారెడ్డి	251	263	257	252	లేదు
2	256-2	0.29	0.06	అనాధీనం (మెట్ట)	నందిపూడి బలరామయ్య తండ్రి వెంకటస్వామి	256-4	256-3	256-6	256-3	లేదు
3	257-2	0.57	0.10	అనాధీనం (మెట్ట)	దాట నరసయ్య తండ్రి పెంచలయ్య	251	257-4	257-7	251	లేదు
4	257-3	0.11	0.11	అనాధీనం (మెట్ట)	రాపూరు వెంకటయ్య	257-4	256	257-5	251	లేదు
	మొత్తం	3.70								

పై భూముల యొక్క వివరములు భూసేకరణ కార్యాలయము, APIIC, తిరుపతి నందు అందుబాటులో ఉంచబడును. ఆసక్తి కలిగిన వ్యక్తులు కార్యాలయ పనివేళలో హాజరై పరిశీలన చేసుకొనగలరు. ఈ భూసేకరణలో స్థానభ్రంశమునకు గురి అయిన కుటుంబాలు ఏమియును లేవని తెలపడమైనది.

భూ సేకరణ కారణంగా పునరావాసం మరియు పునరావాసం పొందే అవకాశం ఉన్న కుటుంబాల సంఖ్య ఏమీ లేవు. వీరి కోసం పునరావాస ప్రాంతం గుర్తించబడింది. పునరావాస ప్రాంతం వివరాలు ఇలా ఉన్నాయి.

వరుస నెం.	గ్రామము పేరు	మండలము పేరు	జిల్లా పేరు	మొత్తం విస్తీర్ణం
లేవు				

పునరావాసం మరియు పునరావాస పథకం యొక్క సారాంశం జోడించబడింది.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణము కొరకు అవసరమైన భూభాగమును మాత్రమే ఉపయోగించుకొనవలెను.

సం/- డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఐ.ఎ.ఎస్
జిల్లా కలెక్టరు & మెజిస్ట్రేట్, తిరుపతి.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము
తిరుపతి జిల్లా

ఆర్సి.జె4.52/2024 తేది. 18.07.2024.

ఫారం-VII

(2013 సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం,పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్-1 ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది నిర్దిష్టపరచిన షెడ్యూల్ ధాఖాలా భూములను విస్తీర్ణము **ఎ.7.37 సెంట్లు** ప్రజా ప్రయోజనముకై అనగా తిరుపతి జిల్లా, డక్కిలి మండలం, తీర్థంపాడు గ్రామ పరిధిలో కి.మీ. **323.500 నుండి 324.700** వరకు నూతనముగా నిర్మించు **నడికుడి-శ్రీకాళహస్తి నూతన రైల్వే బి.జి. లైన్ నిర్మాణం కొరకు** భూమి కావలయునని ప్రతిపాదించినందున రైల్వే శాఖ, డిప్యూటీ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ (కంస్ట్రక్షన్) వరల్డ్ క్లాసు స్టేషన్ ప్రాజెక్టు, సికింద్రాబాద్ వారు కోరినందున మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తరపున శ్రీ జిల్లా కలెక్టర్, తిరుపతి జిల్లా వారు భావించినందున, ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూమి ప్రజా ప్రయోజనముల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. ఈ క్రింద రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని సెక్షన్ 19(1) విభాగంలోని నిబంధనలను అనుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

శ్రీ జిల్లా కలెక్టరు, తిరుపతి జిల్లా వారు 2013 సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూల్ దాఖలు భూమి **ఎ.7.37 సెంట్లు** ప్రజాప్రయోజనములకై అనగా తీర్థంపాడు గ్రామ పరిధిలో **కి.మీ. 323.500 నుండి 324.700 వరకు** నూతనముగా నిర్మించు **నడికుడి-శ్రీకాళహస్తి నూతన రైల్వే బి.జి. లైన్ నిర్మాణం కొరకు** భూమి అవసరమైనదని ఇందుమూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా: తిరుపతి మండలం: డక్కిలి గ్రామము : తీర్థంపాడు

వరుస నంబరు	సర్వే నెంబర్, సబ్ డివిజన్ నంబర్	మొత్తం విస్తీర్ణం ఎ.సెం	భూసేకరణ క్రింద విస్తీర్ణం ఎ.సెం	భూ స్థితి	సంబంధిత ఆసామి పేరు, పట్టాదారు పేరు, మరియు అనుభవ దారుని పేరు	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడముల వివరములు
1	313-1	1.00	0.32	అనాదీనం (మెట్ట)	పెట్లూరు విజయమ్మ భర్త గోపాల్	వెలిగొండ హిల్స్	313-7	313-6	313-1	మామిడి -13 (పెద్దవి)
2	313-2	1.14	0.39	అనాదీనం (మెట్ట)	పెట్లూరు ప్రశాంతి భర్త వెంకట చెన్న కేశవ రెడ్డి	313-5	313-9	313-8	313-2	మామిడి -15 (పెద్దవి)
3	313-3	1.42	0.54	అనాదీనం (మెట్ట)	పెట్లూరు ప్రశాంతి భర్త వెంకట చెన్న కేశవ రెడ్డి	313-7	313-10	184	313-3	మామిడి -21 (పెద్దవి)
4	313-4	1.40	0.36	అనాదీనం (మెట్ట)	పెట్లూరు విజయమ్మ భర్త గోపాల్	313-9	336	184	313-4	మామిడి -14 (పెద్దవి)
5	336-1	1.14	0.46	అనాదీనం (మెట్ట)	1.సిద్దాగుంట శారద (Died) భర్త చంద్ర శేఖర్ రెడ్డి 2.సిద్దాగుంట చంద్రశేఖర్ రెడ్డి మరియు వీరికి గల చట్ట పరమైన వారసులు	184	336-10	336-9	336-1	మామిడి -18 (పెద్దవి), టేకు-52, వేప-8
6	336-2	3.06	1.02	అనాదీనం (మెట్ట)	చొప్పా అనురాధ భర్త వెంకట రెడ్డి	336-8	336-12	336-11	336-2	మామిడి -40 (పెద్దవి)
7	336-3	3.20	1.03	అనాదీనం (మెట్ట)	పందుల కౌసల్య భర్త చంద్ర శేఖర్	336-10	336-14	336-13	336-3	మామిడి -40 (పెద్దవి)
8	336-4	3.16	1.10	అనాదీనం (మెట్ట)	ఆవుల విజయ భర్త జగదీశ్వర్	336-12	336-16	336-15	336-4	మామిడి -44 (పెద్దవి)
9	336-5	1.45	1.01	అనాదీనం (మెట్ట)	పెట్లూరు సుబ్బా రెడ్డి తండ్రి గోవింద రెడ్డి	336-14	336-18	336-17	336-5	మామిడి -41 (పెద్దవి), టేకునర-13
10	184	3.00	1.14	పట్టా (మెట్ట)	పెట్లూరు సుమతమ్మ భర్త రామకృష్ణారెడ్డి	313	336	184-2	313	మామిడి -45 (పెద్దవి), సుబాబులు-1, షెడ్డు-01 (3 అంకణములు)
		మొత్తం	7.37							

పై భూముల యొక్క వివరములు భూసేకరణ కార్యాలయము, APIIC, తిరుపతి నందు అందుబాటులో ఉంచబడును. ఆసక్తి కలిగిన వ్యక్తులు కార్యాలయ పనివేళలో హాజరై పరిశీలన చేసుకొనగలరు. ఈ భూసేకరణలో స్థానభ్రంశమునకు గురి అయిన కుటుంబాలు ఏమియును లేవని తెలపడమైనది.

భూ సేకరణ కారణంగా పునరావాసం మరియు పునరావాసం పొందే అవకాశం ఉన్న కుటుంబాల సంఖ్య ఏమీ లేవు. వీరి కోసం పునరావాస ప్రాంతం గుర్తించబడింది. పునరావాస ప్రాంతం వివరాలు ఇలా ఉన్నాయి.

వరుస నెం.	గ్రామము పేరు	మండలము పేరు	జిల్లా పేరు	మొత్తం విస్తీర్ణం
లేవు				

పునరావాసం మరియు పునరావాస పథకం యొక్క సారాంశం జోడించబడింది.

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలక రాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణము కొరకు అవసరమైన భూభాగమును మాత్రమే ఉపయోగించుకొనవలెను.

సం/- డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఐ.ఎ.ఎస్
జిల్లా కలెక్టరు & మెజిస్ట్రేట్, తిరుపతి.